

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** గుజరాత్‌తోపాటు కొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో ఓ వైరస్ కలకలం రేపుతున్నది. పిల్లల మరణాలకు కారణమవుతున్న ఈ వైరస్ పేరేంటి?

**2** ఒడిశాకు చెందిన ఓ మిఠాయికి ఇటీవల భౌగోళిక గుర్తింపు– జీఐ దక్కింది. ప్రసిద్ధ జగన్నాథ దేవాలయంలో దేవుడికి సమర్పించే 56 భోగాల్లో (చప్పన్ భోగ్) ఆ పదార్థం ఒకటి. అది ఏది?

**3** తాజాగా కేంద్రం విడుదల చేసిన 'ఆర్థిక సర్వే– 2023'లో ప్లాస్టిక్ కట్టడికి ప్రయత్నిస్తున్నందుకు తెలంగాణలో ఓ పట్టణం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించారు. ఆ పట్టణం ఏది?

**4** ఆడిన తొలి వన్డే మ్యాచ్‌లోనే అత్యధిక వికెట్లు సాధించిన ఆటగాడిగా స్కాట్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ రికార్డు సృష్టించాడు. అతని పేరేంటి? ఏ జట్టుపై ఈ రికార్డు నెలకొల్పాడు?

**5** ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరంలో ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభమయ్యాయి. అయితే, ఒలింపిక్ మూమెంట్‌కు చేసిన సేవలకు గాను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఏ భారతీయ దిగ్గజ ఆటగాడికి 'ఒలింపిక్ ఆర్డర్'ను ప్రకటించింది?

**6** ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన వంటకాలకు టేస్ట్ అట్లాస్ సంస్థ ఏటా ఫుడ్ రేటింగ్ ఇస్తుంది. ఇటీవల ప్రకటించిన వంద అత్యుత్తమ వంటకాల జాబితాలో తొలి యాభైలోపు ఆహార పదార్థాల్లో చోటు దక్కించుకున్న భారతీయ వంటకాలు ఏవి?

**7** చైనా గ్రేట్‌వాల్, తాజ్‌మహల్, ఈజిప్ట్ పిరమిడ్లు మొదలైనవి ప్రపంచపు ఏడువింతలు. వివిధ ఖండాల్లో ఉన్న వీటిని ఏడు రోజుల్లోపే.. అదీ మామూలు ప్రయాణికుడిగా సందర్శించి ఓ ఈజిప్ట్ దేశస్తుడు గిన్నిస్ రికార్డు సాధించాడు. అతనెవరు?

**8** ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్య పేరు మీదుగా తెలంగాణ ప్రభుత్వం 2015 నుంచి ఆయన జయంతి సందర్భంగా పురస్కారం ఇచ్చి గౌరవిస్తున్నది. ఈ ఏడాది దాశరథి పురస్కారం ఎవరికి ప్రదానం చేశారు?

**9** అంతరిక్ష రంగంలో సాధించిన విజయాలకు ప్రతి ఏడాది అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ 'ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డు'ను ప్రదానం చేస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దేనికి ప్రకటించారు?

**10** ఒడిశాకు చెందిన ప్రముఖ సేంద్రియ రైతు, పద్మశ్రీ పురస్కార గ్రహీత జూలై 20న మరణించారు. దేశవాళీ పంటల సంరక్షణకు కృషిచేసిన ఆమె పేరేంటి?



## జవాబులు

1. చాందీపురా వైరస్
2. మాగ్జీ లడ్డు
3. సిద్దిపేట స్టీల్ బ్యాంక్ (మాజీ మంత్రి హరీశ్ రావు ఈ కార్యక్రమం ప్రారంభించారు.)
4. చార్లీ కాసెల్, ఒమన్ జట్టుపై 21 పరుగులకు 7 వికెట్లు తీశాడు.
5. షూటర్ అభినవ్ బింద్రా
6. బటర్ గార్లిక్ నాన్ (7వ స్థానం), ముర్గ్ మఖానీ (43), టిక్కా (47), తందూరి పద్ధతి (48)
7. మాగ్డీ ఏయిసా
8. ప్రముఖ కవి జూకంటి జగన్నాథం
9. ఇస్రో చంద్రయాన్– 3 ప్రాజెక్ట్‌కు
10. కమలా పూజారి